మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 20 జనవరి 2024 పేజీలు 8



- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్
- చిన్మయస్వామి స్మారకార్థం కొల్లూరు ముఖ ద్వారం ప్రారంభోత్సవం

# ఆధ్యాత్మిక చింతన అలవరుచుకోవాలి



**నవాబుపేట మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని కొల్లూరు గ్రామ ముఖ ద్వారం ప్రారంభోత్సవం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, అదనపు కలెక్టర్ మోహన్ రావు, దేవరకద్ర ఎంఎల్ఏ మధుసూదన్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మక్తల్ ఎంఎల్ఏ వాకాటి శ్రీహరి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి చెన్న సిద్ది రామ పండితారాధ్య శివాచార్య హజరై గ్రామ ముఖద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఆద్యాత్మిక చింతనతో భక్తి భావనతో ఉంటే మానసిక ప్రశాంతత చేకూరుతుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు.చింతలపురి చిన్మయ సామి సేవలు చిరస్మరణీయం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసేందుకు కృషి చేస్తుందని వారు అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన గత పదేళ్లుగా ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని బీఆరెస్ నాయకులు చేసే ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని అధికారంలో ఉన్నప్పుడు చేయని పని ఇప్పుడు ఎలా చేస్తారు అని ఎద్దేవా చేశారు.వచ్చే ఎంపీ ఎన్నికల సందర్భంగా ప్రజలు బీఆరెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.త్వరలో రైతు బంధు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా చింతలపూరి చిన్మయస్వామి స్మారకర్థం ఆయన కుటుంబ సభ్యులు ముఖ ద్వారాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గత500 సంవత్సరాల క్రితం శ్రీశైలం మట్టపీఠం లో పనిచేసిన చిన్మయ స్వామి కొల్లూరు గ్రామానికి వచ్చి ప్రజలకు ఆద్యాత్మిక సేవలను,నాటు వైద్యం అందించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహేష్ కుమార్ తహశీల్దార్ మల్లికార్జున రావు యంపీడీఓ శ్రీలత, ధుశ్యంత్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య గిర్దావారు కిరణ్ కుమార్ వాసు యాదవ్ అమ్మాపూర్ మాజీ సర్పంచ్ అంతయ్య బంగ్లా రవీ షబ్బీర్ అలీ నీల్య నాయక్ తులశీ రాం నాయక్ వెంకటేష్ గౌడ్ లక్ష్మి నరసింహ రాజు రఘు గుప్త ఉప సర్పంచ్ నర్సింహ చారి జహీర్ అక్తర్ నవాజ్ రెడ్డి హజహర్ అలీ నర్సింహులు ఖాజా మైనోద్దీన్ బంక ఆంజనేయులు శివ కుమార్ భాస్కర్ నాయక్ అమరేష్ రాజశేఖర్ అశోక్ పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణాకు..

# పకడ్బందీ చర్యలు

### - జిల్లా ఎస్పీ రితిరాజ్

**గద్వాల మేజర్‌న్యూస్:** జిల్లాలో తుంగభద్ర నది నుండి ఇసుక అక్రమ రవాణాకు ఏలాంటి ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇసుక అవసరం అయిన వారు ఆన్లైన్లో అనుమతి తిసుకొని ఇసుక రీచ్‌ల ద్వారా మాత్రమే తీసుకెళ్లాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ఈ రోజు జిల్లా ఎస్పీ తుంగభద్ర నది తీర గ్రామాలు అయిన తూర్పు గార్లపాడు, తుమ్మిళ్ల, చిన్న దన్వాడ, పెద్ద దన్వాడ, వేణి సొంపురం గ్రామాలలో నిల్వ ఉంచిన ఇసుక డంప్‌రిచ్‌లను సందర్శించి ఆన్లైన్లో లో ఇసుక అనుమతులు పోంది ఇసుక రీచ్ లనుండి ఇసుకకు తీసుకెళ్ళు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగ మిగతా 2లో



## జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ

# సేవలు అభినందనీయం

### - కలెక్టర్ రవి నాయక్







**పాలమూరు మేజర్‌న్యూస్:** విపత్తులు సంభవించినప్పుడు, ప్రజల ప్రాణాలను కాపాడటంలో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ 10వ బెటాలియన్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సహకారంతో శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని ఆవరణలో కూలిపోయిన కట్టడాల నుండి ప్రజలను రక్షించడంపై నిర్వహించిన మాదిరి డ్రిల్‌కు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జనవరి 19న జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆవిర్భవించిన రోజు సందర్భంగా ముందుగా ఆయన జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థకు అభినందనలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడైనా విపత్తులు సంభవిస్తే జాతీయ విపత్తుల సంస్థ బృందాలు సిద్ధంగా ఉంటాయని, తాను ప్రత్యక్షంగా జగిత్యాల జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో, గత ఏడాది తెలంగాణలో సంభవించిన భారీ వర్షాలలో చిక్కుకున్న 10 మంది ప్రాణాలను కాపాడటమే కాకుండా, ఒక ద్వీపంలో మిగతా 2లో

# వందశాతం ఉత్తీర్ణతకు కృషిచేయాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్సు నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రోత్సాహం చాలా అవసరమని జిల్లా కలెక్టర్ తేజస్సు నంద్ లాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి జిల్లాలో 10వ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. జిల్లాలో 10వ తరగతి ఫలితాల్లో వనపర్తి జిల్లాను అగ్రస్థానంలో నిలుపడానికి విద్యాశాఖతో పాటు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల కృషి పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను బాగా ప్రోత్సహిస్తే జిల్లాను అగ్రస్థానంలో నెలబెట్టవచ్చ న్నారు. అందుకే జనవరి 20వ తేదీన తల్లిదండ్రులతో ఎస్.యం.సి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి అందరూ విద్యార్థుల తల్లిదండ్రులే కాకుండా పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో వనపర్తి జిల్లా నుంచి 6,903 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు. ఇందులో ప్రభుత్వ, జడ్పి పాఠశాల, కే.జి.బివి, మోడల్, గురుకుల పాఠశాలల నుంచి 4,225 మంది పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు. మిగిలిన విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి హాజరవుతారని తెలిపారు. ప్రభుత్వ, గురుకుల, కే.జి.బి.వి. మోడ ల్ పాఠశాలల నుంచి రాసే విద్యార్థులు మంచి మిగతా 2లో

# చెంచు గిరిజనుల జీవన విధానంపై కర్ణాటక రాష్ట్ర బృందం అధ్యాయనం

## - అటవీ హక్కుల చట్టం 2006 అమలు తీరు పరిశీలన
## - ఎర్ర పెంట సందర్శించిన కర్ణాటక బృందం



**లింగాల, మేజర్ న్యూస్:** నాగరిక జీవనానికి దూరంగా అడవుల్లో నివసిస్తున్న ఆదిమ జాతి చెంచు గిరిజనుల జీవన స్థితిగతులు,అటవీ హక్కుల చట్టం 2006 అమలు తీరును తెలుసుకోవడానికి కర్ణాటక రాష్ట్రానికి చెందిన అధ్యయన బృందం సభ్యులు శుక్రవారం లింగాల మండల పరిధిలోని నల్లమల అడవిలో గల ఎర్ర పెంటను సందర్శించారు. చెంచులు, చెంచు సంఘాల నాయకులతో సమావేశమై చెంచుల జీవన శైలి అటవీ హక్కుల చట్టం గూర్చి





కర్ణాటక బృందం సభ్యులు జీఎం సింహం అడిగి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతంలోకి ఎవరి అనుమతి తో వెళ్తున్నారో ఆరా తీశారు. అటవీ హక్కు ప్రకారం ఆదిమ జాతి చెంచు గిరిజనులు అటవీ ఉత్పత్తుల పై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని చెంచులు తెలిపారు. బతుకుతెరువు కోసం తేనే, పండ్లు, చింతగింజలు ఉసిరకాయలు తదితర వాటిని సేకరించి జీసీసీలకు విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. అటవీ హక్కుల చట్టం సక్రమంగా అమలు పరిచేందుకు, చెంచుల హక్కుల సాధన కోసం అటవీ హక్కుల పోరాట సమితి ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామ, మండల, డివిజనల్, జిల్లా, స్థాయిల్లో ఫారెస్ట్ కమిటీ లు ఉన్నాయన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేసేందుకు కమిటీలను చేసుకున్నామని అన్నారు. చెంచు గిరిజన సంక్షేమం కోసం వివిధ చెంచు సంఘాల ఆధ్వర్యంలో పోరాడుతున్నామని వివరించారు. అదిలాబాద్ జిల్లాలో గిరిజనులు ఆది ఆదిమ వాసులు చేస్తున్న కార్యక్రమాలను తెలుసుకొని వాటిని అవలంబిస్తూన్నామని తెలిపారు. అనేక పోరాటాల ఫలితంగా చెంచుపెంటల్లో మౌలిక వసతుల కల్పన, తాము ఎదుర్కొంటున్న సమస్యలను పోరాడి సాధించుకున్నామని తెలిపారు. ఇండ్లు నిర్మాణానికి స్థాల ధృవీకరణ పత్రం తహశీల్దార్ తో పట్ట సర్టిఫికేట్ పోందామని తెలిపారు. గ్రామనికి రహదారులు మంజూరీ చేసుకున్నారని తెలిపారు.పెంటలలో నివశిస్తున్న ప్రతి ఒక్కరికీ ఇండ్లు నిర్మాణము చేయాలనీ ఐటీడీఏ అధికారులు కు వినతులు ఇవ్వడంతో 100 ఇడ్లు మంజురు చేసుకొని సాదించికోడం జరిగిందన్నారు. స్కూల్, ఐసీడీఎస్, వాటర్ ట్యాంక్,తదితర విషయాల పట్ల కర్నాటక బృందం సభ్యులు తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమం లో ఎర్ర పెంట గ్రామ సర్పంచ్ అక్కమ్మసన్నయ, శ్రామిక వికాస కేంద్రము డైరెక్టర్ వై లక్ష్మణ్ రావు, ఎఫ్ అర్ సీ కమిటీ చైర్మన్ గోవిందు. నిరంజన్. ఇదన్నా,ఏత్వరి ఫౌండేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్ . కర్నాటక బృందం సభ్యులు రత్నమ్మ. రజోబి. అప్పయ. ప్రకాష్. సురేష్. నాగరాజు. లోకేష్. గంగారాం బసప్ప. రామన్న. సోషల్ వర్కర్ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్టంలో 9 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం

## - రాష్ట్ర రవాణా బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో 9 కోట్ల మంది మహిళలు జీరో టికెట్ ద్వారా ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా, నవాబుపేట మండలం కొల్లూరు గ్రామం లో చింతలపూరి చిన్మయ స్వామి మఠం ఆలయ ముఖద్వారాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రికి మఠం, ఆలయ వేదపండితులు మంత్రోచారణలతో, పూర్ణకుంభ స్వాగతం పలికారు. తరువాత శ్రీశైల పీఠాధిపతులు జగద్గురువులు, చిన్న సిద్ధ రామ ఆధ్వర్యంలో ఆలయంలో బ్రాహ్మణులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ధర్మ జాగృతి సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఎంత శ్రమ పడినప్పటికి బగవంతుని సంకల్పం వుండాలన్నారు. ప్రజా పాలనలో తెలంగాణ ప్రజలు,స్వేచ్ఛగా వుండాలన్నారు. కొల్లూరు గ్రామములో జీవ సమాధి అయిన పుణ్యభూమి నుండి బగవంతుడు శక్తిని, ముక్తిని ఇవ్వాలని ఆకాంక్షించారు. జడ్చర్ల, దేవరకద్ర ,షాదనగర్,నాగర్ కర్నూల్ ఎం ఎల్ ఏ లు అనిరుధ్ రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్,రాజేష్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహనరావు, బీసీ సంక్షేమ అధికారిని ఇందిర, నవాబ్ పేట తహసీల్దార్ మల్లికార్జున రావు, ఎం పి డి ఓ శ్రీ లత, ఇతర అధికారులు, , వేదపండితులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోదీకి పాలాభిషేకం



**శ్రీరంగాపూర్ మేజర్న్యూస్:** శ్రీరంగాపురం మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో శుక్రవారం 19 తేదీ రోజు ఉదయం10 గం"లకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి పాలాభిషేకం చేయడం జరిగింది, అయోధ్యలో రామాలయ నిర్మాణం బాలరాముడి విగ్రహ ప్రతిష్ట, అంతర్జాతీయ విమానాశ్రయం పేరు ప్రపంచానికే ఆదర్శ ప్రాయుడైన మహర్షి వాల్మీకి పేరు నామకరణం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తు ఈ సందర్భంగా నరేంద్ర మోదీకి పాలాభిషేకం చేయడం జరిగిది, ఇట్టి కార్యక్రమం వాల్మీకి బోయ మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ యంబి బాలకృష్ణ మరియు మినుగా చంటి ఆధ్వర్యంలో నిర్వహించ బడింది, ఇట్టి కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ ప్రపంచానికే ఆదర్శంగా వెలిసి రాముల వారిని దేవునిగా వారి కుటుంబ సభ్యులతో ఒక చరిత్ర రచించి ప్రపంచంలో వావి వరుసలు నాగరికతకు మార్గ దర్శకుడైన మహర్షి వాల్మీకి పేరు పెట్టడం వాల్మీకులు నరేంద్ర మోదీ రుణం తీర్చు కోలేనిదని చెప్పారు. ఇందులో పాల్గొన్న వారు జి. చరణ్ కుమార్ నాయుడు, మాజి సర్పంచ్ కావలి ఈశ్వరయ్య, జి.వాలెన్న, దస్తగిరి నాయుడు, మారుతి నాయుడు, జి.విష్ణు, సాయన్న, బోయగోపాల్, లక్ష్మయ్య, బోయబాబు, కిరణ్ నాయుడు, వీరబ్రహ్మం, కావలి శేఖర్ డీలర్ నాగరాజు బోయ రాంచం ద్రయ్య, అశోక్ గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.

## పకడ్బందీ చర్యలు

(మొదటిపేజీ తరువాయి)



జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తుంగభద్ర నదితీర గ్రామాలలో గుర్తించిన ప్రదేశాలలో ఉన్న ఇసుక డంప్‌రిచ్‌ల నుండి ఆన్లైన్లోలో బుకింగ్ చేసుకున్న విధానం ప్రకారం వాహనాలకు అనుమతి ఇవ్వడం జరుగుతుంది అని, అనుమతి లేని వాహనాల నుండి అక్రమంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక అక్రమంగా తరలకుండ గట్టి చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు, మైనింగ్ అధికారులకు సూచించారు. ప్రజలు కూడ ఇసుక ఇసుక అవసరం అయిన వాళ్లు ఆన్లైన్ ద్వారా అనుమతి పొంది ఇసుక తీసుకెళ్లాలని సూచించారు. ఇసుక రీచ్‌ల దగ్గర నిరంతరం సంబంధిత శాఖ అధికారులు కాపలా ఉండాలని, అక్రమంగా ఇసుక రవాణా జరుగకుండా పటిష్టమైన నిఘా ఉంచాలని మైనింగ్ అధికారులకు సూచించారు. నది తీర ప్రాంతంలో, ఇసుక రీచ్‌లు ఉన్న ప్రాంతంలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ సిబ్బందితో మరింత నిఘా పెంచాలని, అలాగే అక్రమ ఇసుక రవాణా జరుగకుండా విస్తృత తనిఖీలు చేపట్టాలని ఎస్సై లకు సూచించారు. మరియు గ్రామస్థులతో ఎస్పీ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాకు సంభందించి సమచారం వస్తే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్ -100కు కాల్ చేసి సమచారం అందించాలని సూచించారు. ఎస్పీ వెంట డి.ఎస్పీ వేంకటేశ్వర్లు, శాంతినగర్ సి.ఐ శివశంకర్, రాజోలి ఎస్సై, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సేవలు అభినందనీయం

(మొదటిపేజీ తరువాయి)



ఇరుక్కుపోయిన గొర్రెలను, మనుషులను రక్షించిన ఘనత ఎన్‌డిఆర్‌ఎఫ్ కు ఉందన్నారు. మాక్ డ్రిల్ నిర్వహించడం వలన ప్రజల్లో ఆత్మవిశ్వాసంతో పాటు, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందానికి సైతం ప్రాక్టీసు లా ఉంటుందని అన్నారు. ఎక్కడైనా భవనాలు, నిర్మాణాలు కూలిపోయినప్పుడు లోపలికి వెళ్లేందుకు మెట్లు, లిఫ్టులు పనిచేయకపోవడం, అలాగే అగ్ని ప్రమాదాల వంటివి సంభవించినప్పుడు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ఎలా రక్షిస్తాయో కళ్లకు కట్టినట్టుగా తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ డిప్యూటీ కమాండర్ దామోదర్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడారు. డిఆర్‌డిఓ యాదయ్య, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ కేవివి రవికుమార్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

## వందశాతం ఉత్తీర్ణతకు కృషిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తీర్ణత శాతం సాధించడానికి ఆది నుంచీ పకడ్బందీగా ప్రణాళికలు చేసుకోవడం జరిగిందన్నారు. లక్ష్య అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ లక్ష్యాన్ని సులువుగా సాధించేందుకు అవసరమైన ప్రణాళికతో విద్యాభ్యాసం చేయిస్తున్నట్లు తెలిపారు. సిలబస్ ను జనవరి, 10 నాటికి పూర్తి చేసి 4 రివిజన్ పరీక్షలు, రెండు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పరీక్ష పత్రం సైతం డి.సి.ఈ.బి. వారు తయారు చేసినది ఇవ్వడం వల్ల విద్యార్థుల సామర్థ్యం ముందే తెలుసుకోవచ్చని ఆయన వెల్లడించారు. ప్రతి రోజు ఉదయం 8.30 నుంచి 9.30 వరకు, సాయంత్రం 4.30 నుంచి 5.30 వరకు రెండు పూటలా సబ్జెక్ట్ ఉపాధ్యాయుల ద్వారా ప్రత్యేక తరగతులు నిర్వహించే విధంగా విద్యాశాఖ అధికారులను ఆదేశించడం జరిగిందని ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సమయంలో విద్యార్థులకు అల్పాహారం అందజేయడం జరుగుతుందనీ తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం ద్వారా ఏ విద్యార్థి ఎక్కడ ఏ విభాగంలో వెనకబడి ఉన్నది గుర్తించి సబ్జెక్ట్ ఉపాధ్యాయుల చేత ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులకు ప్రేరణ కల్పించేందుకు మానసిక వైద్య నిపుణుల చేత ఓరియెంటెషన్ తరగతులు నిర్వహించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి, తమ పిల్లల భవిష్యత్తు బాగుండటానీకి విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

## గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి



**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఐఎఫ్టియు అనుబంధంగా ఉన్న తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతి వర్కర్స్ యూనియన్ ప్రథమ మహాసభ వనపర్తిలో 28-1-2024న ఆదివారం రోజు గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు దేవదానం మరియు ప్రధాన కార్యదర్శి సాంబశివుడు పిలుపునిచ్చారు. ఈ మహాసభకు సంబంధించిన పోస్టరు దేవరకద్ర గ్రామపంచాయతీ కార్మికుల, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శుక్రవారం విడుదల చేయడం జరిగింది. ప్రధానంగా గ్రామపంచాయతీ కార్మికులు పర్మినెంట్ చేయాలని, కనీసం 34 రోజులు చేసిన సమ్మెకు కనీస వేతన చట్టం ప్రకారం అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, కోరుతూ జిల్లా అధ్యక్షులు దేవదానం జిల్లా కార్యదర్శి సాంబశివుడు, అరుణోదయ జిల్లా సమైక్య అధ్యక్షులు, ఆంజనేయులు, రాజు, రాము, జయమ్మ, వెంకటమ్మ, పాల్గొన్నారు.

## పత్రికలు ప్రజలకు.. ప్రభుత్వానికి వారధిగా ఉండాలి

### - సూర్య దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరణలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వం-ప్రజలకు మధ్య వారధి పత్రికలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరువేయడంలో వాటి పాత్ర కీలకమని రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం బాలానగర్ మండల కేంద్రంలోని హిల్ పార్క్ హెూటల్ ఆవరణలో సూర్య తెలుగు దినపత్రిక 2024 సంవత్సర క్యాలెండర్‌ను పాత్రికేయులు బాలానగర్ లక్ష్మణ్ నాయక్, రాజాపూర్ మహేష్ జర్నలిస్ట్‌ల కోరిక మేరకు సూర్య పత్రిక క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయలేదని, తమ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు తగిన ప్రాధాన్యత ఉంటుందని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సులు పునరుద్ధరించాలని రవాణా మంత్రికి వినతి



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండలంలో గత కొన్ని నెలలుగా ఆగిపోయిన బస్సులను పునరుద్ధరించాలని నవాబ్ పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ని కలిసి నవపేట్ మండలంలో చాలా గ్రామాలకు బస్సులు నడవడం లేదు కారుకొండ నుండి కిష్టారం వరకు, తీగలపల్లి నుండి కాకర్లపాడు మీదుగా మహబూబ్నగర్ ,కారూర్ ఇప్పటూరు కూచూర్ మీదుగా మహబూబ్నగర్ ,షాద్నగర్ నుండి దేపల్లే కొల్లూరు పోమాల నవపేట్ మీదుగా మహబూబ్నగర్ వరకు బస్సు నడపాలని, లింగం పల్లి నుండి మహబూబ్నగర్ వరకు కారుకొండ గ్రామం నుంచి మహబూబ్నగర్ నుండి కిష్టారం వరకు ఎప్పటిలాగే ఐదు ట్రిప్పులు బస్సు నడపాలని రవాణా శాఖ మంత్రికి వినతి పత్రము అందజేశారు.దానికి మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే డిఎంని పిలిచి కారుకొండ నుండి కిష్టారం వరకు ఇదివరకు లాగే బస్సులు నడపాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ మండల నాయకులు భూపాల్ రెడ్డి కారుకొండ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ కలిసి వినతి పత్రం అందజేశారు.

# ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మరియు సైబర్ నేరగాళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని మండల కేంద్రంలో పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాములు గౌడ్ మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని గంజాయి డ్రగ్స్ మద్యం, ధూమపానం మొదలైనవి వాడటం వలన మానసిక శారీరక సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలు ఏర్పడి దొంగతనాలకు పాల్పడి తద్వారా అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ చివరికి ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. యువత మత్తుపదార్థాలకు ఆకర్షితులై బానిసలు కావడం జరుగుతుంది. అనంతరం అనేక నేరాలకు పాల్పడడం జరుగుతుంది, చాలామంది డబ్బు లేక దొంగతనాలకు, దోపిడీలకు పాల్పడడం జరుగుతుంది మరియు అనేక రోగాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవడం జరుగుతుందని అందువల్ల ప్రజలకు వాటికి దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు సైబర్ నేరాలపై పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని వాట్సాప్, ఫేస్బుక్ లో వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని, తక్కువ ధరకే ఆన్లైన్లో వస్తువులు దొరుకుతున్నాయని చాలామంది తెలియకుండా డబ్బులు పంపించడం జరుగుతుంది. ఆన్లైన్ రుణ యాప్స్ నుండి డౌన్లోడ్ చేసుకుని లోన్స్ తీసుకోవడం వలన వాళ్లు పెట్టే బాధలకు భరించలేక చాలామంది చనిపోవడం జరుగుతుందని అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండి తోటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ నేరాలు నుండి మోసపోతే వెంటనే 1930, 100 డయల్ కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రాములు గౌడ్, %ాజ% లు అనిల్, మొనప్ప యువత, మొదలగు వారు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్లో వేమన జయంతి వేడుకలు



**ధన్వాడమేజర్ న్యూస్:** తెలుగు పద్యాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా తన కవిత్వంతో సమాజాన్ని జాగృతం చేసిన జీవన దీపం వేమన. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.కిష్టాపూర్. ధన్వాడ మండలం.లో శుక్రవార యోగి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. తెలుగు పండితులు యం బాలయ్య ఈ సందర్భంగా ఆయన ప్రధానోపాధ్యాయుల చేతులమీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేసినారు. అనంతపురం వేమన ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. తెలుగు రాష్ట్రాల లో ఎంపిక చేసిన 100 పాఠశాలలో కిష్టాపూర్ ఉన్నత పాఠశాల ఉండడం గర్వకారణమన్నారు. నాలుగు శతాబ్దాల కిందటే లోకం పోకడను ఆట వెలది పద్యాలతో చాటిన సామాజిక చైతన్యకారుడుగా ప్రజాహృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. విద్యార్థి దశలోనే వేమన పద్యాలు నేర్చుకుంటే యోగిగా, ఉన్నతమైన జీవితానికి బాటలు వేసుకోవచ్చని పేర్కొన్నారు. తెలుగు ఉపాధ్యాయులు ఎం.బాలయ్య 60 మంది విద్యార్థులకు పైగా పద్య పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలు, వేమన శతకాలు అందజేశారు. తెలుగు ఉపాధ్యాయులు ఎం.బాలయ్యని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, కె.రాంచంద్రం, ఉపాధ్యాయులు సురేష్, వెంకట్రాములు, వెంకటేష్, రఘువీర్, మౌలాలి, విద్యార్థులు పాల్గొన్నారు.

# లెనిన్ శత వర్ధంతి సభలు జయప్రదం చేయండి




**అలంపూర్ మేజర్ న్యూస్ :** లెనిన్ శత వర్ధంతి సభలుజిల్లావ్యాప్తంగా జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజు ఒక ప్రకటనలో కోరారు. శుక్రవారం అలంపూర్ కెవిపిఎస్ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజు మండల కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ రష్యా దేశంలో జార్ చక్రవర్తి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి విప్లవం విజయవంతం చేసిన గొప్ప నాయకుడు లెనిన్ అని దోపిడీ దరిద్రం పోవాలని ప్రజలందరూ ఆత్మగౌరవంతో జీవించాలని సమానత్వంతో కూడిన జీవితం కొనసాగించాలని పోరాటం చేసి 1917లో రష్యాలో లెనిన్ నాయకత్వన విప్లవం విజయవంతమైందని అన్నారు సామ్రాజవాద దేశాలకు వ్యతిరేకంగా పోరాడి సోషలిస్టు సమాజాన్ని స్థాపించి అంతరాలు దోపిడీ కులం మతం ప్రాంతం వైశ్యామ్యాలు లేకుండా ప్రజలందరూ ఆర్థిక సమానత్వంతో జీవించాలని సమ సమాజ స్థాపన కోసం లెనిన్ పోరాటం చేశారని గుర్తు చేశారు 1924 జనవరి 21న లెనిన్ చనిపోయారని నేటికి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా లెనిన్ శత వర్ధంతి సభ సందర్భంగా సెమినార్లు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి నరసింహ నాయకులు నాగరాజు పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# నేడే జిల్లాస్థాయి టెన్నికాయిట్( రింగ్ బాల్) ఎంపికలు



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర టెన్ని కాయిట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఈటెల రాజేందర్ మాజీ ఎమ్మెల్యే, కె ఆర్ వి. శ్యాంసుందర్ ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు మధ్యాహ్నం 2గంటలకు మక్తల్ సాయి జ్యోతి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బాల బాలికలకు జిల్లా స్థాయి జూనియర్స్ టెన్నికాయిట్( రింగ్ బాల్) ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కావలి శ్రీహరి, బి.దీప శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. జిల్లాస్థాయి టెన్నికాయిట్ ఎంపికలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా డివైస్ ఓ వెంకటేష్ శెట్టి ప్రారంభిస్తారని వారు తెలిపారు. జిల్లాలోని ప్రతి పాఠశాల నుండి 4గురు బాలికలు, 4గురు బాలురు ఆధార్‌కార్డ్, బోనఫైడ్‌తో హాజరు కావాలని వారు తెలిపారు. తేదీ 01-04- 2005 తర్వాత జన్మించిన వారు అర్హులని బి. దీప తెలిపారు. జిల్లా స్థాయిలో క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన బాలబాలికలను ఎంపిక చేసి, ఈనెల 21న ఆదివారం హైదరాబాదులో జరుగు రాష్ట్రస్థాయి టెన్ని కాయిట్ పోటీలకు పంపుతామని ప్రధాన కార్యదర్శి బి.దీప తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బి గోపాలం, కార్యదర్శి బి. దీప,నిర్వహణ కార్యదర్శులు సి. అమ్రేష్, బి. దామోదర్ ,ఎస్. రమేష్ కుమార్ పాల్గొన్నారు. మిగతా వివరాలకు 77 02 71 31 39 ను సంప్రదించగలరు.

## ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఎగురవేయాలి

### - ప్రముఖ వ్యాపారవేత్త గుర్రాల రాంభూపాల్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పవిత్ర అయోధ్యలో భవ్య రామ మందిరం ప్రారంభోత్సవం జరుగుతున్న సందర్భంగా జనవరి 22 తేదీన ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఎగురవేయాలని కల్వకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గుర్రాల రాంభూపాల్ రెడ్డి అన్నారు, శుక్రవారం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామ చిత్రపటం తో ఉన్న కాషాయ 516 జెండాలను హిందూసంఘాలైన ఆర్ఎస్ఎస్ విశ్వహిందూపరిషత్ బిజేపి నాయకులకు అందజేశారు, ఆయనను ఆదర్శంగా తీసుకోని మరింత మంది ముందుకు రావాలని హిందూసంఘాల నాయకులు కోరారు, కల్వకుర్తి పట్టణం అంతా కాషాయ జెండాలతో అలంకరిద్దామని నాయకులు కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గ ప్రసాద్, వివేకానంద్, ఆంజనేయులు, దయాకర్, నర్సిరెడ్డి, బాబీ దేవ్, దామోదర్ సాగర్, అశోక్ ఉన్నారు.

## పర్శపాకుల రమేష్‌ని పరామర్శించిన సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన పంజుగుల గ్రామానికి చెందిన కల్వకుర్తి మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పర్శపాకుల రమేష్‌ని మహబూబ్‌నగర్ ఎస్.వి.ఎస్ హాస్పిటల్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు, తక్షణ ఆర్థిక సహాయంగా 10 వేలు కుటుంబ సభ్యులకి అందజేశారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని అందించాలని తెలిపారు. ఆయన వెంట కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసుదేవారెడ్డిలు ఉన్నారు.

## ఆలయాల అభివృద్ధికి తోడ్పాటునందించడం దైవసంకల్పం

### - గౌడ సంక్షేమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు టీ.నాగరాజు గౌడ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం దైవసంకల్పంగా భావించాలని గౌడ సంక్షేమ సంఘం తాలుక ఉపాధ్యక్షుడు తిరుమన్ దాసు నాగరాజు గౌడ్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండలం కొట్ర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన గట్టు తిరుపతయ్య గౌడ్ రూ.10 వేలు, బాదేపల్లి బాలరాజు గౌడ్ రూ.5వేల చొప్పున నగదును అందజేశారు. ఆలయానికి విరాళం ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఉడుతాల వెంకటయ్య గౌడ్, అయిల నాగేష్ గౌడ్, చిల్వేరు వెంకటయ్య గౌడ్, తిరుమన్ దాసు.అశోక్ గౌడ్, గట్టు వెంకటయ్య గౌడ్, గౌడ సంఘం గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాలు చిట్టి లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకం

### - జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు





**గద్వాల మేజర్‌న్యూస్:** పార్లమెంట్-2024 ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో సెక్టోరియల్ అధికారుల పాత్ర అతి ముఖ్యమైనదని, ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఈవిఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలు-2024 గద్వాల్, అలంపూర్ నియోజకవర్గాలకు సంబందించిన సెక్టోరియల్ ఆఫీసర్ల శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని, సెక్టార్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం, వివి ప్యాట్లు, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి తెలుసుకొని ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చే సిబ్బందికి ఎన్నికల రోజున తగు సూచనలు అందించాలని తెలిపారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి పంపిణీ, సిబ్బంది తరలింపు, ఎన్నికల రోజున తమకు కేటాయించిన రూట్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తహసిల్దార్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షకులచే నివృత్తి చేసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకుముందస్తు జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. శిక్షణ పొందిన రోజు నుండి పోలింగ్ పూర్తయ్యే వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తల పట్ల ప్రిసైడింగ్ అధికారులుగా విధులు నిర్వహించే వారికి అన్ని అంశాలపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. పోలింగ్ సందర్భంగా ప్రతి పి ఓ తీసుకోవాల్సిన మెటీరియల్, ఈవీఎంల నిర్వహణ, ఓటరు జాబితా మార్క్డ్ కాపీ, పిఓ,ఏపిఓ డైరీ, వారి విధులు ,పోలింగ్ కేంద్రం బయట తీసుకోవలసిన సామాగ్రి, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించే వారు, మాక్ పోల్, ఈవీఎం ,వివి ఫ్యాట్ లను ఎలా అనుసంధానం చేయాలి వంటి అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదివి తెలుసుకోవాలని, పిపిటి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.డి.సి సుబ్రమణ్యం, అలంపూర్ ఎన్నికల నోడల్ అధికారి ఆర్.డి.ఓ చంద్రకళ, అన్ని మండలాల తాహసిల్దార్‌లు ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఎన్నికల విభాగం అధికారులు కరుణాకర్, సెక్టార్ అధికారులు, పాల్గొన్నారు.

## అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఈనెల 22న సెలవు ప్రకటించాలి

### - తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** సుమారు 500 సంవత్సరాల నుండి భారత ప్రజలు ఎదురుచూస్తున్న అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఈనెల 22వ తేది సోమవారం రోజు ప్రతి ఇంటిలో.అన్ని గ్రామాలలో పండుగ వాతావరణంతో సంబరాలు జరుపుకుంటున్న శుభ తరుణంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అచ్చంపేట, బల్మూర్, ఉప్పునుంతల మండలాల విద్యాధికారి రామారావుకి ఆయా మండలాలలో గల ప్రభుత్వ. ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అరవిందరావు, జిల్లా కార్యదర్శి జగదీశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, రాంగోపాల్ గౌడ్ అచ్చంపేట, బల్మూర్, ఉప్పునుంతల తపస్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గోవర్ధన్, నాచ, రమేష్ రాథోడ్, సతీష్ కుమార్, ఆంజనేయులు, రాజేష్ మరియు సభ్యులు మంద రమేష్ ,లోకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం కృష్ణ ప్రసాద్ గౌడ్ అకాల మరణం పాఠశాల విద్యాశాఖ క్రీడలకు తీరని లోటు

### - డిఇఓ గోవిందరాజులు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్‌పిసి కార్యదర్శి, వ్యాయామ ఉపాధ్యాయుడు దుర్గం కృష్ణ ప్రసాద్ గౌడ్ ఆకస్మిక మరణం పట్ల నాగర్ కర్నూల్ డిఇఓ గోవిందరాజులు, డీఈఓ కార్యాలయ సిబ్బంది శుక్రవారం డిఈఓ కార్యాలయంలో సంతాపం వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి హృదయపూర్వక నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం ఆయన హార్ట్ ఎటాక్ తో అకాల మరణం సంభవించడం జిల్లా విద్యా శాఖకు తీరని లోటు అన్నారు. ప్రసాద్ గాడు తన వృత్తిని అంకితభావంతో ప్రేమిస్తూ ఎంతోమంది క్రీడాకారులను తీర్చిదిద్ది ఉత్తమ క్రీడాకారులను రూపొందించేందుకు నాగర్ కర్నూలు జిల్లా మొదటి స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శిగా తన విధులను సమర్థవంతంగా నిర్వహించి, జిల్లాలో పాఠశాల క్రీడలను బలోపేతం చేసేందుకు తను ప్రయత్నించారనిచెప్పారు. డిఈవో కార్యాలయ విధుల్లో ఏ ఒక్క రోజు కూడా విధులకు గైర్హాజరు కాకుండా ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా ఉంటూ ప్రతి ఒకరి మనల్ని పొందిన వ్యక్తిగా ప్రసాద్ గౌడ్ ఉన్నారన్నారు. ఎస్ పి సి కార్యదర్శిగా ప్రభుత్వ పాఠశాలల్లో స్టేట్ పోలీస్ క్రెడిట్ ఏర్పాటుకు ఆయన ఏంతగానో తోడ్పాటున అందించారని సూచించారు. అందరూ ఉపాధ్యాయులతో ప్రతి ఒక్కరితో స్నేహపూరికంగా ఉంటూ తన మంచితనాన్ని చాటుకునేవారని ఈ సందర్భంగా ఆయన తో ఉన్నాఅనుబంధాన్ని ప్రతి ఒక్కరూ పాలుపంచుకొని, మంచి పేరు తెచ్చుకొని అకాలంగా మరణం చెందడం శోకకంఠంతో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు, డీఈఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది, కేజీబీవీల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొని ప్రసాద్ గౌడ్ కు అంతిమ నివాళులర్పించారు.

## అమరుల కుటుంబాలకిచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

### - పాలమూరు కావలిసువర్ణ 14 వ వర్ధంతి



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలర్పించిన మొదటి మహిళా యోధురాలు కావలిసువర్ణ పద్నాలగవ వర్ధింతిసందర్భంగా ఎర్రవల్లి మండలకేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు. సువర్ణ చిత్రపటానికి పూలమాలవేసి మౌనంపాటించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరుల కుటుంబాల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కావలి మణ్యం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ విముక్తి పోరాటంలో పన్నెండువందల మంది వీరులు తమ ప్రాణాలర్పించరన్నారు. వీరిలో చాలామందిని ఇంతవరకు గుర్తించలేదు. బిడ్డలను కోల్పోయి కడుపుకోత అనుభవిస్తున్న తల్లిదండ్రులకు ఎలాంటి గౌరవం దక్కలేదు. గత ప్రభుత్వం విస్మరించిన అమరులను ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే గుర్తించాలి. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం అమరుల కుటుంబాలకు ఎన్నో హామీలిచ్చింది. ప్రతి అమరుని కుటుంబానికి ఇస్తామన్న రెండువందలయాబైగజాల ఇంటిస్థలం,నెలకు ఇరవై ఐదువేల పెన్షన్‌ను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినమైన జూన్ రెండువరకు అమలుచేయాలి. అమరుల కుటుంబాలకు దక్కాల్సినవన్నీ కూడా వర్తింపజేయాలని మణ్యం అన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాగన్న, బీమేశ్వర్ రెడ్డి, కృషసాగర్, పరుశురాం, తిమ్మారెడ్డి, డాక్టర్ వినోద్, బిజెపి నాయకుడు రాజెష్ తదితరులు పాల్గొన్నారు.

## పీజీ సెంటర్‌కు బస్సు సౌకర్యం




**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల పీజీ సెంటర్ ఆర్టీసీ వారు బస్సు సౌకర్యం కల్పించారు. శుక్రవారం నుండి విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం 9:30 కు డిపో నుండి బయలు దేరి ప్రియదర్శిని డిగ్రీ కళాశాల మీదుగా వెంకం పేట్ నుండి పీజీ సెంటర్‌కు చేరుతుంది. సాయంత్రం 4:30కి డిపో నుండి బయలుదేరి కృష్ణారోడ్ మీదుగా నదిఅగ్రహారం పీజీ సెంటర్ కు, వెంకంపేట, ప్రియదర్శిని మీదుగా గద్వాలకు చేరుతుంది. ఈ సదవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు అందరూ వినియోగించుకోగలరని ప్రిన్సిపాల్ డా చవ్వా వెంకట్ రెడ్డి కోరారు. ఈ సౌకర్యం కల్పించిన ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి, సిఎం మంజులకు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు, రేపు నూతన ఓటర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్ : మద్దూర్ తహశీల్దార్ జయరాములు



**మద్దూరు మేజర్‌న్యూస్ :** మద్దూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో యువతీ, యువకులు18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఈ నెల 20, 21న ఆయా గ్రామాల పోలింగ్ బూతులలో బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉంటారని తహశీల్దార్ జయరాములు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజు బూత్ లెవెల్ బిఎల్వోలకు ప్రత్యేక సమావేశం నిర్వహించి కొత్త ఓటర్ల నమోదుకు అందరు అందుబాటులో ఉండాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్ గౌడ్ బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## వేమన ఆధ్యాత్మిక ద్వారా సమాజానికి అందించిన సేవలో ప్రశంసనీయం : ఎంపీపీ శశికళ భీంరెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మికం ద్వారా గద్యరూపంలో వేమన తెలియపరిచిన సేవలు ప్రశంసనీయమని ఎంపీపీ శశికళ బీం రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలో ఉన్న పారుపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో వేమన జయంతి ఉత్సవాలను మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, వేమన తన విజ్ఞానం అంతా సమాజ శ్రేయస్ కోసం కృషి చేయడం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి విజయ భాస్కర్ రెడ్డి, వైసీపీపారుపల్లి కృష్ణయ్య, ఎంపీడీవో జయరామ్, ఏపీఓ మమ్మద్ హైమద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

### - రౌండ్ టేబుల్ సమావేశంలో ఆల్ ట్రేడ్ యూనియన్స్



**పాలమూరు మేజర్‌న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతికటించాలని శుక్రవారం ఇండస్ట్రియల్ లోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆఫీసులో జరిగిన అల్ ట్రేడ్ యూనిఎన్స్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకురుమూర్తి, ఏఐటీయూసీ నాయకులు రామ్మోహన్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు కృష్ణమోహన్, టిఎన్టియుసి నాయకులు కృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గోనెల రాములు, నాయకులు పద మటి రాజు మాట్లాడారు. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

# వరిలో అదునతన వంగడాలను సాగు చేయండి

### - ఐసిఏఆర్ - ఐఐఆర్ఆర్ శస్త్రవేత్త డాక్టర్ ఏవిఎస్ఆర్ స్వామి



**రేవల్లి మేజర్ న్యూస్ :** చెన్నారం గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ మరియు కృషి విజ్ఞాన కేంద్రం కేవికే ఆధ్వర్యంలో మానవుని నిత్య ఆహారంలో పోషకాల సమతుల్యత పై, జిపిడిపై, గ్రామ సభ రైతువేదిక లో గ్రామ సర్పంచ్ రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిఏ ఆర్- ఐఐఆర్ ఆర్ (జాతీయ వరి పరిశోధనా సంస్థ) శాస్త్రవేత్తలు డాక్టర్ ఏవిఎస్ఆర్ స్వామి, డాక్టర్ సి.ఎన్ నీరజ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రాజేందర్ రెడ్డి, అనిత ముఖ్య అతిథులుగా హాజరయ్యే మాట్లాడుతూ బయోఫర్టిఫైడ్ జింక్ రిచ్ పై సరి అయిన అవగాహన కల్పిస్తూ రైతులు వరిలో వంగడాలను ఎంపికలో తొందరపడకుండా సాంప్రదాయ పద్ధతిలో మేలుజాతి కొత్త విత్తనాలు ఎంపిక చేసుకోవాలి అని అన్నారు. మనం తింటున్న అన్నాంలో జింక్ మరియు ఐరన్, ప్రోటీనులు లేక పోవడం వల్ల మనిషి ఎదుగుదలలో అనేక వ్యాదుల బారిన పడుతున్నారు. ప్రపంచానికి అన్నాం పెట్టే రైతు మాత్రమే అవగాహనతో సేద్యం చేస్తే రోగాల నుండి బయట పడవచ్చు అని అన్నారు. మాలాంటి ప్రభుత్వం పరిశోధన సంస్థలో ఒక కొత్త విత్తనాలు కనిపెట్టడానికి మినిమం 12 సంవత్సరాల సమయం పడుతుంది అన్నారు. జాతీయ వరి పరిశోధనా కేంద్రంలో 75 రకాలు వరి వంగడాలు అందుబాటులో ఉన్నాయి కానీ రైతులకు అవగాహన లేక రెండే రకాలు వాడుతున్నారు ఒకటి సన్న రకం రెండు లావు రకాలు వాటిలో కూడా యాజమాన్య పద్ధతులు తెలియక నష్టపోతున్నారు. ఈమధ్య కాలంలో డిఆర్ఆర్-48, డిఆర్ఆర్-52, డిఆర్ఆర్-53 రకాలకు మార్కెట్ లో ఎక్కువ డిమాండ్ ఉంది, వీటిలో జింక్, ఐరన్ మరియు ప్రోటీనులు పుష్కలంగా ఉంటాయి. బాలింతలకు, చిన్న పిల్లల్లో వీటి వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి అని అంటున్నారు. అనంతరం జెడ్పి సీఈవో రాంమహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జిపిడిపి పోగ్రామ్స్ అనుసరించి గ్రామ స్థాయిలో గ్రామ అభివృద్ధికి బడ్జెట్ ఎలా నిర్వహించాలో సూచనలు సలహాలు ఇచ్చారు. తదనంతరం శాస్త్రవేత్తలు అంగన్వాడీ కేంద్రాలకు పోషక విలువలు కలిగిన బియ్యం బ్యాగ్ లు అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎఓ అనీల్ కుమార్, గ్రామ ఎంపిటిసి వల్లమ్మశాంతయ్య, పంచాయితీ కార్యదర్శి బాల్ రాజు, ఎఇఓ పేరోజ్, అంగన్వాడీ టీచర్లు, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యస్.యం.సి ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

### - మక్తల్ మండల విద్యాధికారి యం.వెంకటయ్య



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని వనయకుంట గుర్లపల్లి ప్రాథమిక పాఠశాల లను మక్తల్ మండల విద్యాధికారి యం.వెంకటయ్య పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా సందర్శించారు. ఆయా పాఠశాలలో చేపడుతున్న కార్యక్రమాలైన జాలిఫోనిక్స్, యఫ్.యల్.యన్ తొలి మెట్టు,నిర్వహణ గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని, తగు సూచనలను చేశారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలి అని, మధ్యాహ్న భోజనాన్ని రుచిగా సూచిగా పిల్లలకు అందించాలని అన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల షెడ్యూల్ వచ్చినందున షెడ్యూల్ ప్రకారం తగు ఏర్పాట్లను చేసుకొని ఎన్నికలను సజావుగా నిర్వహించాలని సూచించారు. మండల విద్యాధికారితో పాటు సిఆర్.పి సునీత, రిటైర్డ్ ఉపాధ్యాయులు శంకర్, వనయికుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిములు, గుర్లపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్.రామ్ గోపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి రామాలయాన్ని శుద్ధి చేసిన బీజేపీ నేతలు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని రామాలయంను శుక్రవారం బీజేపీ పట్టణ అధ్యక్షులు బచ్చురాం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగణంను నీటితో శుద్ధి చేశారు. ఈసందర్భంగా బచ్చురాం మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ అయోధ్య రాముని ప్రతిష్ట రోజు దగ్గర పడుతుందని ఆయన చెప్పారు. నరేంద్ర మోడీ పిలుపు మెరకు అన్ని ఆలయాల శుద్ధి కార్యక్రమం చేపట్టామని చెప్పారు. భారతదేశ చిరకాల కాంక్ష రాముని అయోధ్య 22న 12 గంటల ఐదు నిమిషాలకు ప్రతిష్ట జరుగుతుందని ఆయన చెప్పారు. రాముని ప్రతిష్ట కన్న ముందు ఆలయాలను శుద్ధి చేయవలసిందిగా దేశ నరేంద్ర మోడీ పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఆయా వార్డల్లో ఉన్న ఆలయాలను శుద్ధి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, టెంపుల్ చైర్మన్ విశ్వనాథం, ఆలయ కమిటీ సభ్యులు కొండన్న, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కో కన్వీనర్ ప్రవీణ్, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి సుగూరు రాయన్న సాగర్, ఓంప్రకాశాలు, ఎద్దుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుకు చేసుకున్న ధరఖాలన్నింటిని త్వరగా పరిష్కరించారించాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్సు నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఓటరు నమోదుకు చేసుకున్న దరఖాస్తులన్నింటిని త్వరగా పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. వనపర్తి జిల్లాలో కొత్తగా ఓటరు జాబితాలో పేర్లు నమోదుకు వచ్చిన దరఖాస్తులు, తొలగింపుకు ఫారం 7, మార్పు చేర్పులు ఫారం ,8 లను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ఎన్నికల ఎలక్టరోల్ ఆఫీసర్ వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో ఫారం 6,7,8 ల పెండెన్సి, పరిష్కారం, జనవరి, 20,21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్ ఏర్పాటు పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి వివరిస్తూ తుది ఓటరు జాబిత ముద్రణకు ముందు ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. డూప్లికేట్ ఓట్లను గుర్తించి ఓటరు జాబితా నుండి తొలగించాలని సూచించారు. జనవరి, 20, 21 తేదీల్లో నిర్వహించే ఓటరు నమోదు స్పెషల్ క్యాంపెయిన్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఫారం 6,7,8 లు దాదాపు 20,569 వచ్చాయని వాటిని క్షేత్రస్థాయిలో బి.ఎల్. ఒ ల ద్వారా పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్పెషల్ క్యాంపెయిన్ పై ఇప్పటికే మీడియా ద్వారా పలుమార్లు ప్రచారం నిర్వహించడం జరిగిందని, ప్రత్యేక క్యాంపెయిన్ పకడ్బందీగా నిరహించేదుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో పద్మావతి, తహశీల్దార్లు రమేష్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో గడ్డివాము దగ్ధం : రైతు ఆవేదన



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శానాయిపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో గడ్డివాము దగ్ధమైంది. గ్రామానికి చెందిన కండే బాలయ్య తన పశువుల మేత కోసం కొనుగోలు చేసుకున్న గడ్డిని స్థానికంగా తన ఇంటి దగ్గరే కుప్పగా గడ్డివాము పెట్టాడు. బాధితుడు ఉదయం అత్యవసర సరుకుల పని మీద నాగర్ కర్నూల్ వెళ్ళితే, అంతలోనే గడ్డివాము అగ్నికి ఆహుతైందని, ఈ ప్రమాదం ఎలా సంభవించిందో అర్థం కావడం లేదన్నాడు. గడ్డివాము దగ్ధమౌవుతున్న సమయంలో, స్థానిక గ్రామస్తులు మధు, మాండ్ల ఆంజనేయులు చూసి, సర్పంచ్ లక్ష్మికి చెప్పగా వెంటనే నాగర్ కర్నూలు జిల్లా అగ్నిమాపక సిబ్బందికు సమాచారం ఇవ్వడంతో,సకాలంలోఅగ్నిమాపక సిబ్బంది వచ్చి దాదాపు 3గంటలు కష్టపడి మంటలను అదుపులోకి తీసుకువచ్చారని బాధితుడు తెలిపాడు. గడ్డి కుప్పంత పూర్తిగా కాలిపోయింది. ప్రమాదంలో సుమారు 30 వేలు విలువ చేసే గడ్డి పూర్తిగా కాలిపోయిందని, నా దగ్గర ఉన్న పశువులకుఈఎండాకాలంకిమేతఎలాగని బాధితరైతుఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## బీసీ సంక్షేమ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్



**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్న్యూస్:** మహబూ బ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండలం కొల్లూ రు గ్రామానికి విచ్చేసిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఘన స్వాగతం పలికిన దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు



**నారాయణపేట మేజర్న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ నారాయణపేట జిల్లా శాఖ క్యాలెండర్‌ను ఈరోజు నారాయణపేట జిల్లా డీఐఈవో/నోడల్ అధికారి శ్రీ రియాజ్ హుస్సేన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మద్ది లేటి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ముజీబ్ స్థానిక వ్యాపారి, క్యాలెండర్ స్పాన్సర్ రియాజుద్దీన్ రంగ్రేజ్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట ప్రిన్సిపాల్ ప్రతాప్‌రెడ్డి, మగ్నూర్ ప్రిన్సిపాల్ సుదర్శన్‌రావు, ముక్తల్ ప్రిన్సిపాల్ మురళీధర్ చారి, దామరగిద్ద ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ పట్టి వేత : ఎస్సై వెంకటేష్



**దేవరకద్ర మేజర్న్యూస్:** తెల్లవారు జామున ఉదయం 6.గంటలకు రామచంద్రపురం గ్రామము నుండి దేవరకద్రకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను స్థానిక ఎస్సై వెంకటేష్ పట్టుకుని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.టిప్పర్ వొనర్ రాము రంచంద్రపురం గ్రామము అని వారు తెలిపారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు



**గద్వాల మేజర్ న్యూస్ :** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫిరెన్సు హాలు నందు 26 న స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పోలీస్ పరేడ్ ,జాతీయ పతాకావిష్కరణ, స్వతంత్ర సమరయోధులకు సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల బహూకరణ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, ఇందుకుగాను ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమాలకు హాజరయ్యే ముఖ్య అతిథులకు, ప్రజాప్రతినిధులు, మీడియా తదితరులకు అవసరమైన ఆసనాల ఏర్పాటుతో పాటు, ప్రజలకు త్రాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ, శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాలు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ జెండా ఏర్పాటు, ప్రోటోకాల్ ప్రకారం వి ఐ పి కుర్చీలు,టెంట్లు, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, తాగునీరు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితరం అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు చేశారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు. పోలీస్ పెరేడ్ మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఏ ఓ కు ఆదేశించారు. మొబైల్ టైలెట్స్ ఏర్పాటు చేయాలనీ , విద్యార్థులచే నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశం లో ఏ ఓ బద్రప్ప, ఇంచార్జ్ డి ఆర్ డి ఏ కాంతమ్మ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 20, 21న ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ శిభిరాలు

### - జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్




**గద్వాల మేజర్ న్యూస్ :** ఫొటో ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ శిభిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 8, 2024 వరకు నిర్వహించనున్న ఫొటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2024ను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని, 18 సం.లు వయస్సుకు జనవరి 1, 2024ను అర్హత తేదీగా నిర్ధారించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటరు నమోదు, జాబితా సవరణలపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే చర్యలు తీసుకోవడంతో పాటు దివ్యాంగులు, ట్రాన్సజెండర్లు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, నూతన ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## పిఆర్టియుటిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





**కృష్ణ మేజర్ న్యూస్ :** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పిఆర్టియుటిఎస్) మండల అధ్యక్షులు విరూపాక్షప్ప, ప్రధాన కార్యదర్శి డి.శేఖర్ అధ్వర్యంలో శుక్రవారం మండలంలోని తహశీల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో యశోదమ్మ, ఎస్ఐ విజయభాస్కర్, బ్యాంక్ మేనేజర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ,ఆయా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా పిఆర్టియుటిఎస్ రూపొందించిన నూతన సంవత్సర కాలమణి క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పిఆర్టియుటిఎస్ యూనియన్ ద్వారా ఉపాధ్యాయుల యొక్క సమస్యలన్ని పరిష్కారమై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేసి విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు అత్యున్నత ఉత్తమ పురస్కారాలు అందుకోవాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధలింగప్ప పాటిల్, సిహెచ్ఎం కే శంకర్, మహేష్, సురేందర్, పి.శ్రీనివాస్, రామ్ రెడ్డి, శ్రీనివాసరావు, ఆనంద, అర్జున్ స్వరూప, కవిత, రేణుక, లక్ష్మీనారాయణ, రాధరాణి, ప్రతిభ, రమణ, శోభారాణి, సుష్మ, కృష్ణవేణి, కుర్షిదా, సిద్ధాం రెడ్డి, సిఆర్పి అమీన్ రెడ్డి, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు తిరుపతయ్యకు టీటీడీ బోర్డు మాజీ సభ్యులు జీవన్ రెడ్డి ఆర్థిక సాయం



**నవాబ్‌పేట మేజర్న్యూస్ :** సీనియర్ జర్నలిస్టు తిరపతయ్య అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా విషయం తెలుసుకున్న వెంటనే వైద్య ఖర్చుల నిమిత్తం టీటీడీ బోర్డ్ మాజీ డైరెక్టర్ మన్నే జీవన్ రెడ్డి రూ.1 లక్ష ఆర్థిక సహాయం చేసారు. ఆయన లండన్ పర్యటనలో ఉన్నప్పటికీ విషయం తెలిసిన వెంటనే వివరాలు తెలుసుకొని, తిరపతయ్య కుటుంబీకులతో మాట్లాడి ఆర్థిక సహాయం అందించారు. మన్నె జీవన్ రెడ్డి సహృదయతకు పెద్ద మనసుకు తిరుపతయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

# ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్,రూరల్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రజాభవన్‌లో శుక్రవారం మధ్యాహ్నం ఉపముఖ్యమంత్రిని కలుసుకుని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇవ్వడంలో సహకరించాలని కోరారు. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు.

## ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఎదుట్ల గ్రామంలో బోయ బిచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని చేశారు గ్రామానికి చెందిన బోయ బిచ్చమ్మ మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి 5000 రూపాయలు పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మెడికల్ రాజు డి విష్ణు ఉప్పర విష్ణు హోటల్ రాములు బోయ రామస్వామి బోయ మౌలాలి బోయ వెంకటయ్య రవి పరమేష్ తాతలు ఉన్నారు.

## దేవరకద్ర సూర్య విలేఖరి నీ పరామర్శించిన దేవరకద్ర, కౌకుంట్ల జర్నలిస్టులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన సూర్య విలేకరి ఎల్లప్ప తల్లి రాజమ్మ గురువారం హైదరా బాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని మండల విలేకరులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో దేవరకద్ర విలేకరి రాజేందర్ గౌడ్, కౌకుంట్ల మండల విలేకరి యాకుబ్ ,ఆర్.ఎం.పి నజీర్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ మరియు కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ గోడ క్యాలెండర్లను శుక్రవారం జడ్చర్ల పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆర్‌ఎంవో హరినాథ్, డాక్టర్ రాఘవేందర్, యూనియన్ నాయకులు సత్యనారాయణ రెడ్డి మధుసూదన్ రెడ్డి ఏఐటీసీ నాయకులు సురేష్ తో కలిసి ఆవిష్కరించారు. వైద్య విధాన పరిషత్ ను రద్దు చేయాలని వంద పడకల ఆసుపత్రికి అనుగుణంగా అన్ని రకాల వ్యాధి సిబ్బంది నియమించాలని ట్రెజరీ ద్వారా జీరో వన్ జీరో పద్ధతి కింద వేతనాలు చెల్లించాలని కోరారు.

# రంగాపూర్ లో జోరుగా రేషన్ దందా

**- పట్టించుకోని అధికారులు**





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని వంగూరు మండలం రంగాపూర్ గ్రామంలో జోరుగా రేషన్ దందా సాగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది అదునుగా చేసుకున్న మిల్లర్లు ధనార్జనే ధ్యేయంగా అక్రమ రేషన్ దందాకు తెర లేపారు, రంగాపూర్ గ్రామం లోని ఓ రైస్ మిల్లు లో వందలకు పైగా రేషన్ బియ్యం బస్తాలు నిల్వ ఉన్నప్పటికీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది, గతంలో ఈ విషయంపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం, చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇంత తతంగం జరుగుతుంది, అధికారులు మామూళ్ల మత్తులో తూలుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి, జిల్లా అధికారులు రేషన్ దందా అరికట్టడంలో విఫలమయ్యారనే విమర్శలు ఉన్నాయి, పెండింగ్ లో ఉన్న సిఎంఆర్, ఎఫ్సీఐ బియ్యాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మిల్లర్లకు ఆదేశాలు జారీ విషయం విధితమే, సీఎంఆర్, ఎఫ్ సి ఐ కి బియ్యం పెట్టాలంటే మిల్లర్ ల వద్ద ఒడ్లు లేకపోవడం, ఆ వడ్లని గతంలో మిల్లర్ లు విక్రయించి సొమ్ము చేసుకున్నారు, గత ప్రభుత్వం ఒత్తిడి చేయకపోవడం వల్లనే మిల్లర్ లు ఇష్టానుసారంగా ప్రభుత్వం ఇచ్చిన వడ్లని అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న బియ్యాన్ని మిల్లర్ లు పూర్తిచేయాలని ఒత్తిడి చేయడంతో మళ్లీ రేషన్ దందాకు దిగినట్లు సమాచారం, అధికారులు ఎప్పటికప్పుడు మిల్లర్లపై తనిఖీలు చేసినట్లయితే ప్రభుత్వం ఇచ్చిన వడ్లని ఇతరులకు విక్రయించే వారు కాదని పలువురు ప్రశ్నిస్తున్నారు, ఇప్పటికైనా రేషన్ దందాకు తెరలేపిన మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**రేషన్ దందా చేస్తే చర్యలు....** అక్రమ రేషన్ బియ్యానికి తెర లేపిన మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని డిటి రవికుమార్ తెలిపారు. ఎక్కడైనా రేషన్ బియ్యం కొంటున్నారని సమాచారం వచ్చిన తనిఖీలు నిర్వహించి మిల్లులను సీజ్ చేయడమే కాకుండా కేసులు నమోదు చేస్తామని డిటి రవికుమార్ హెచ్చరించారు.

*– డిటి రవికుమార్*

# దొంగతనాలు, దోపిడీల నియంత్రణకు ప్రతిష్ఠ చర్యలు తీసుకోవాలి

**- హైవే పై వాహనాల తనఖీలు చేపట్టాలి - పోలీసు అధికారుల నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** దొంగతనాలు, దోపిడీల నియంత్రణ కు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కే.మూర్తి పోలీసు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్లో వనపర్తి జిల్లా సిఐలు, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై సంబంధిత సిఐ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ల వారీగా యూఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు,క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీఆర్, పీ,సీ , తదితర కేసులను సమీక్ష చేశారు. మిసింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని త్వరితగతిన కనుగొనేలా చేయాలని ఆదేశించారు.అరెస్టులు, చార్జ్ షీట్లు, సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా చూసుకోవాలని వాటికి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్నీ ఆదారాలు సేకరించి చార్జిషీట్ దాఖల్ చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. ఆయా కేసుల ఛేదింపునకు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెళకువలను అధికారులకు సూచించారు.పీఓసీఎస్ఓ కేసులు, రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని, ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు హైవే రహదారులపై వాహనాల తనిఖీలు చేస్తూ ప్రత్యేక చొరవ చూపాలని అలాగే అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని పాపిలాన్ పరికరం ద్వారా వారి వేలి ముద్రలను తనిఖీ చేయాలి.రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వాహన తనిఖీలు చేపట్టి ఎం.వి.చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోన్‌యాప్‌ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా మరియు విక్రయించే వారిపై ఎన్ డీపీఎస్ కేసులు నమోదు చేయాలన్నారు.గంజాయి రవాణా పై ప్రత్యేక దృష్టి సారించి ఎన్ డీపీఎస్ కేసులను డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షించాలన్నారు. వీటిని అరికట్టడం వల్ల చిన్న పిల్లలను, యువతను కాపాడుకోగలుగుతామన్నారు.అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుని ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలని ఆమే ఆదేశించారు. పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యాక్రమం నందు జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ డీఎస్పీ ఆనంద రెడ్డి, వనపర్తి జిల్లా సిఐలు, తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ఎస్సై, పాల్గొన్నారు.

# బిజెపి అధ్యక్షుల మార్పులో డీకే అరుణ కుట్ర

**- పార్లమెంటు ఎన్నికల్లో బీసీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలి - బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం శ్రీనివాస్ సాగర్**



**పాలమూరు మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ప్రకటించిన నారాయణపేట, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష పదవి లో ఒక్క బీసీ అభ్యర్థికి అవకాశం రాకుండా చేయడంలో బిజెపి జాతీయ నాయకురాలు డీకే అరుణ కుట్ర దాగి ఉందని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్ ఆరోపించారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ ముఖ్యమంత్రి అంటూ శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన భారతీయ జనతా పార్టీ బీసీలపై ఎందుకు వివక్ష చూపుతుందో సమాధానం చెప్పాలన్నారు. మహబూబ్నగర్ పార్లమెంటు పరిధిలో 70 శాతం ఉన్న బీసీ సామాజిక వర్గం కాదని అగ్రవర్ణాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల భారతీయ జనతా పార్టీ కి బీసీలు దూరం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. బీసీలకు అవకాశం ఇస్తే తమ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఉద్దేశంతో కుట్రకు పాల్పడినట్లు అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా బిజెపి అగ్ర నాయకులు పునరా లోచన చేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ లకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా బండారి శాంతి కుమార్ కి అవకాశం కల్పించి ఆయన గెలుపుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సత్యం సాగర్, బీసీ జర్నలిస్టు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, బీసీ సమాజ్ కో కన్వీనర్ ఆర్ .సత్యం పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
20 జనవరి 2024

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 15 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో భాస్కర్ రెడ్డికి చెందిన పిడిఎస్ బియ్యంను డ్రైవర్ మహబూబ్ అనే వ్యక్తి టాటా ఏసీ ఆటోలో అక్రమంగా తరలిస్తుంటే టాస్ఫోర్స్ పోలీసులు పక్క సమాచారంతో దాడులు నిర్వహించి మరికల్ శివారులో ఏపీ 22వై 7292 వాహనంలో 15 క్వింటాళ్ల బియ్యంను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా మరికల్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న ఓనర్ భాస్కర్ రెడ్డి పై డ్రైవర్ మహబూబ్ పై పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది అని తెలిపారు.

## పిఎసిఎస్‌లో అందుబాటులో యూరియా

### - పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పిఎసిఎస్ గోదాంలో 45 టన్నుల (వెయ్యి బస్తాలు) యూరియా అందుబాటులో ఉందని పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కావలసిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్బుక్ జిరాక్స్, 267 రూపాయలు చెల్లించాలని తెలిపారు, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జనార్దన్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ శ్యామ్, డైరెక్టర్ రామ్ నాయక్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## 20,21న ప్రత్యేక ఓటరు నమోదు దినోత్సవాలు

### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లాలో ఈ నెల 20,21న ప్రత్యేక ఓటరు నమోదు దినోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 2024 జనవరి1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన ప్రతి యువత తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. జనవరి, 20, 21న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం కింద ప్రతి బి. ఎల్. ఓ తన పోలింగ్ కేంద్రంలో ఉంటారని, అక్కడ ఫారం 6 తీసుకొని లేదా ఆన్ లై న్ ద్వారా తమ పేరు ను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్‌లు సైతం తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే రూపొందించిన ఓటరు జాబితాలో తమ పేరు లో తప్పులు ఉన్న లేక పోలింగ్ స్టేషన్ మార్చుకోవాలని అనుకున్న ఫారం- 8 ద్వారా మార్చుకోవచ్చు అని తెలిపారు. వనపర్తి జిల్లా ప్రజలు ఈ ప్రత్యేక క్యాంపెయిన్ రోజులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఆరెకటికెల అభివృద్ధికి కృషి చేస్తా

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఆరెకటికెలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆరెకటికెల నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి ఫలాలు ఆరెకటికలకు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రవీందర్ జీ, కృష్ణ జీ, శ్రీనివాసులు జీ, నరేష్ జీ, నారంజీ, అశోక్ జి పాల్గొన్నారు.

# అక్షరమే ఆయుధం..!

- మీడియాతో పెట్టుకున్న ప్రభుత్వాలేవి బాగుపడలేదు
- జర్నలిస్టుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం
- రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్
- పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉండాలి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- బాలానగర్‌లో సూర్య దినపత్రిక దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ
- క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**బాలానగర్, మేజర్‌న్యూస్:** సమాజంలో వాస్తవాలను ప్రతిబింబిస్తూ ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని చేరవేసేది జర్నలిస్టులేనని వారిఅక్షరాలే ఆయుధాలని మీడియాతో పెట్టుకున్న ప్రభుత్వాలేవి బాగుపడలేదనీ తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం బాలనగర్ మండల సీనియర్ పాత్రికేయుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో సూర్య దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అంధకారం అలిమినప్పుడు వెలుతురును ప్రసాదించేవి దినపత్రికలని పేర్కొన్నారు. మారుతున్న నేటి యుగంలో మీడియా రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు వచ్చినప్పటికీ పత్రికల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. దినపత్రికలు నిత్య చైతన్య దీపికలని అభినందించారు. రాష్ట్రంలో కొన్ని పత్రికలు అసత్య వార్తలను రాస్తూ ఎరువు కొరతలు విద్యుత్ కొరతలు ఏర్పడిందనీ ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నాయని ఇలాంటి వార్తల వల్ల సమాజానికి చెడ్డపేరు వస్తుందని ఇటు జర్నలిస్టులు అటు పత్రికలు సమాజంలో జరుగుతున్న సమస్యలను వాస్తవా పరిస్థితిలను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వం వాటిపై ఎప్పటికప్పుడు స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని! జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేయలేదని ! కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో ప్రెస్ అకాడమీ చైర్మన్ ను నియమించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ పత్రికలు ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి తెలిపారు. సూర్య దినపత్రిక ద్వారా పాత్రికేయుడు లక్ష్మణ్ సంచలనాత్మక వార్తలను అందిస్తూ నిత్యం ప్రజా సమస్యలపై స్పందించాలని మంత్రి ఎమ్మెల్యేలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్య దినపత్రిక యాజమాన్యానికి సిబ్బందికి పాఠకులకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు దుష్యంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్, టిపిసిసి మెంబర్ దత్తాత్రేయ, తిరుపతి, వెంకటేశ్వర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పాత్రికేయుడు మహేష్, నందీశ్వర్, బద్రు నాయక్, భాస్కర్‌నాయక్, రఫిక్, లింబ్యా నాయక్, యాదయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లాలో మంజూరైన ఇంజినీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి,పంచాయితి రాజ్ అధికారులకు జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నందు ఆర్‌అండ్ బి, పంచాయితి రాజ్ ఇంజినీరింగ్ ఈ.ఈ,డి.ఇలతో, టి.ఎస్.ఎం.ఐ.డి.సి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల ఇంజినీరింగ్ అధికారులను పనుల పురోగతికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇంజినీరింగ్ వర్క్స్ సాంక్షన్ అయిన పనులు ఎన్ని, ఎన్ని పూర్తి అయ్యాయని, ఎన్ని పెండింగ్ లో ఉన్నవని అడిగి తెలుసుకున్నారు. మంజూరు అయినా పనులన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రోగ్రెస్ ఉన్న పనులను ఫైనల్ చేయాలని అన్నారు. గ్రామాలలోని సీసీ రోడ్లు, కాలువల పనుల పై పంచాయితి రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయితి స్థాయిలోని చిన్న చిన్న పనులు పెండింగ్ ఉన్నాయని కలెక్టర్ కు అధికారులు తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ పరిదిలో సాంక్షన్ అయిన పనులను ఫైనల్ చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాలలో పెండింగ్ పనులను పర్యవేక్షించి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బిఇఇ ప్రగతి, పిఆర్ఇఇ ఆంజనేయులు రహీమ్, శ్రీనివాసులు, రాజేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం చేయాలి : కలెక్టర్ రవి నాయక్



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఈ ఏడాది రిపబ్లిక్ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జి.రవినాయక్ జిల్లా అధికారులను ఆదేశించారు. జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం అయన తన చాంబర్లో జిల్లా అధికారులతో సమీక్షించారు. పోలీస్ పరేడ్, జాతీయ పతాకావిష్కరణ, స్వతంత్ర సమరయోధులకు సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల బహూకరణ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమాలకు హాజరయ్యే ముఖ్య అతిథులకు, ప్రజాప్రతినిధులు,మీడియాకు అవసరమైన ఆసనాల ఏర్పాటు, త్రాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్య అతిథి సందేశానికి ఈనెల 22 లోగా శాఖలు వారి శాఖలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలపై నివేదికను ముఖ్య ప్రణాళిక అధికారికి సమర్పించాలని తెలిపారు. విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఆయా శాఖల అభివృద్ధిని తెలిపే విధంగా స్టాల్స్ ఏర్పాటుతోపాటు, శకటాలను రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ఇచ్చే ప్రశంసా పత్రాలను ముందుగానే సిబ్బంది పేర్లను పంపించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఆర్‌ఓకే. వి.వి.రవి కుమార్ ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.